# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 82 | పేజీలు : 08 | ఆదివారం | 29-03-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


# మూసీ ఒడ్డున ఎందుకు?

మూసీ ఒడ్డున భారీ హోటళ్లు,బిజినెస్ సెంటర్ల నిర్మాణం ఎందుకు?

: కేటీఆర్ నిలదీత

లక్షలాది ఇళ్లను కూల్చివేసి, 3 వేల ఎకరాల భూమిని సేకరించాలనుకుంటున్నారని ఆరోపణ

కార్పొరేట్ కంపెనీలకు ఆ భూమిని అప్పగించే ప్రయత్నం జరుగుతోందన్న కేటీఆర్

అవినీతి గురించి ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

మూసీ ఒడ్డున ఉన్న ఇళ్లు చట్టవిరుద్ధమని చెప్పే ప్రభుత్వం, అదే ప్రాంతంలో భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్లు నిర్మించాలనుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మూసీ ప్రాజెక్టు పేరుతో లక్షలాది ఇళ్లను

# ప్రతి దేశం ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది

ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై యుద్ధం ప్రభావం పడిందన్న ప్రధాని

ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడిందని వెల్లడి

ఇంతటి సంక్షోభం సమయంలోనూ అభివృద్ధి కొనసాగుతోందని ఉద్ఘాటన



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచంలోని ప్రతి దేశం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రతి దేశం తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. అక్కడ గత నెల


# హర్మూజ్ జలసంధి దాటిన భారత ఎల్పీజీ నౌకలు

బీడబ్ల్యూ ఈఎల్ఎం, బీడబ్ల్యూ టీవైఆర్‌లు హర్మూజ్ దాటినట్లు వెల్లడి

అంతర్జాతీయ జలాల్లోకి రెండు నౌకలు ప్రవేశించాయన్న భారత వర్గాలు

90,000 మెట్రిక్ టన్నులకు పైగా ఎల్పీజీ గ్యాస్ రాక

2




# మంత్రి సంస్థపై చర్యలు ఎందుకు లేవు

మంత్రి పొంగులేటి కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు

ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్ నడుపుతున్నారన్న హరీశ్

మంత్రి సంస్థపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్న

పొంగులేటి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్



2



అంగన్ వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

# "తొలి ముద్ద"

అంగన్ వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను ప్రారంభించిన సీఎం

రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనున్న ప్రభుత్వం

అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని అంగన్ వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ 'తొలి ముద్ద'ను ప్రభుత్వం ప్రారంభించింది. అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ స్కీమ్‌లో భాగంగా అంగన్ వాడీ చిన్నారులకు రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా ప్రభుత్వం అందించనుంది. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్‌కు మొబైల్ ఫోన్‌లను రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతా దయాకర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

2

# అక్రమ మైనింగ్‌లపై సభలో దుమారం

సీబీసీఐడీ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి

2

# ఇసుక మాఫియాను నడిపారు

హరీశ్ రావు సోదరుడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు

మహేశ్వర్ రావు ఇసుక మాఫియాను నడిపారన్న ముఖ్యమంత్రి

మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటన

సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణకు ఆదేశిస్తున్నట్లు వెల్లడి

2



# ఉగ్రభూమిగా పాకిస్థాన్..

## గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్‌లో అగ్రస్థానం

ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం తగ్గుముఖం పడుతుంటే పాక్‌లో మాత్రం పెరుగుదల

2025లో 1,139 మరణాలు, 1,045 దాడులతో పాక్ కు అత్యంత హింసాత్మక ఏడాది

దశాబ్దాల తరబడి విధాన వైఫల్యాలే ప్రస్తుత దుస్థితికి కారణమని నివేదిక వెల్లడి

ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్‌లలోనే అత్యధికంగా ఉగ్రదాడులు

2



# అమరావతిని అంగుళం కూడా కదిలించలేరు

అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం

గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేసిందని చంద్రబాబు విమర్శ

2028 నాటికి రాజధానిలోని కీలక నిర్మాణాలు పూర్తి చేస్తామని వెల్లడి

అమరావతిలో విధ్వంసానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

ఒకే రాజధాని, మూడు ప్రాంతాల అభివృద్ధి తమ ప్రభుత్వ విధానమని స్పష్టీకరణ

2



హైదరాబాద్ పల్స్,అమరావతి

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతేనని, దీనిని ఎవరూ తాకలేరని, అంగుళం కూడా కదిలించలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. అమరావతికి సంపూర్ణ చట్టబద్ధత కల్పించడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలనే లక్ష్యంతో, శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి

# ఇసుక మాఫియాను నడిపారు

మొదటి పేజీ రువాయి

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సోదరుడిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు ఇసుక మాఫియా నడిపారని శాసనసభలో ఆరోపించారు. అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారని అన్నారు. శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు.సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. మాజీ ఎంపీ సంతోష్ రావు, ఆయన తండ్రి రవీందర్ రావులపై విచారణ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు గంగుల కమలాకర్ అక్రమ గ్రానైట్ మైనింగ్, వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్‌పై విచారణకు సిద్ధమని తెలిపారు. రాఘవ కన్‌స్ట్రక్షన్‌తో పాటు అన్నింటిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు.విచారణలో నిజానిజాలు నిగ్గుతేల్చి శాసనసభలో నివేదికను పెడతామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నాయకులు ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. వద్దిరాజు రవిచంద్ర వంటి వారిని బీఆర్ఎస్ నాయకులు బెదిరించి తమకు అనుకూలంగా మార్చుకున్నారని ఆరోపించారు.

# ప్రతి దేశం ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది

మొదటి పేజీ రువాయి

రోజులుగా భీకర పోరు కొనసాగుతోందని అన్నారు. ఈ యుద్ధం కారణంగా ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడిందని అన్నారు.ప్రపంచమంతా ఎదుర్కొంటున్న ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని అన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి మన దేశాన్ని రక్షించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతులు, ప్రజలపై ఈ యుద్ధం భారం పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంతటి సంక్షోభ సమయంలో మన దేశంలో అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అందరూ ఐక్యంగా ఉండాలని, ప్రశాంతతను పాటించాలని ప్రధాని మోదీ కోరారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విపక్షాలు ప్రజలను గందరగోళానికి గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం విధానాలు దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటాయని అన్నారు.నోయిడాలోని జేవార్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్టు మొదటి దశను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. రూ.11,200 కోట్లతో దీనిని నిర్మిస్తున్నారు. ఆధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సహాయంతో 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయం రన్‌వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు.

## హర్మూజ్ జలసంధి దాటిన

# భారత ఎల్పీజీ నౌకలు

మొదటి పేజీ రువాయి

భారతీయ జెండాలు కలిగిన రెండు ఎల్పీజీ కంటైనర్లు బీడబ్ల్యూ ఈఎల్ఎం, బీడబ్ల్యూ టీవైఆర్‌లు హర్మూజ్ జలసంధిని దాటాయి. శుక్రవారం నాడు దుబాయ్ రస్‌అల్‌ఖైమాకు ఉత్తరాన లంగర్ వేసిన ఐదు నౌకలలో ఇవి కూడా ఉన్నాయి. ఈఎల్ఎం నౌక హెచ్‌పీసీఎల్‌ది కాగా, టీవైఆర్ నౌక బీపీసీఎల్‌కు చెందినది. భారత్ సహా మిత్రులైన ఐదు దేశాల నౌకల కోసం హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిన విషయం తెలిసిందే.ఎల్పీజీని తీసుకువస్తున్న రెండు నౌకలు సురక్షితంగా హర్మూజ్‌ను దాటినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు నౌకల్లో 90,000 మెట్రిక్ టన్నులకు పైగా ఎల్పీజీ గ్యాస్ వస్తోంది. ఈ రెండు నౌకలు హర్మూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరికొన్ని భారతీయ ట్యాంకర్లు యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ సమీపంలోని జలాల్లో ఇరాన్ అనుమతి కోసం వేచి చూస్తున్నాయి. కాగా, 47,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్‌తో కూడిన జగ్ వసంత్ ట్యాంకర్ నౌక గుజరాత్‌లోని వదినార్ పోర్టుకు చేరుకుంది.

## అంగన్ వాడీ పిల్లలకు

# బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

మొదటి పేజీ రువాయి

**న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదు**

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ఈ పథకం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉందని గుర్తు చేశారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని ఎడ్యుకేషన్, ఇరిగేషన్ కు ప్రాధాన్యత ఇచ్చారని, దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉందని, కానీ న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోందని అన్నారు. ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా ప్రారంభించామని పేర్కొన్నారు.

**ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తాం**

ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా, అమలు చేయాల్సింది అంగన్‌వాడీ టీచర్లు మాత్రమేనని, అందుకే ప్రభుత్వం వారిపై గురుతర బాధ్యత పెట్టిందని స్పష్టం చేశారు. అంగన్ వాడీ చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుని, వారికి పౌష్టికాహారం అందించాలని కోరారు. అంగన్ వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోందన్న ఆయన, ఆ శాఖ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామని, ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా వారి సమస్యలనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు**

ఈ క్రమంలోనే అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని, సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ఆరేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే వారిలో మానసిక ఎదుగుదల ఉంటుందని, పౌష్టికాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని తెలిపారు. భవిష్యత్‌లో అవే అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయని అన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు.

## మంత్రి సంస్థపై

# చర్యలు ఎందుకు లేవు

మొదటి పేజీ రువాయి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అసెంబ్లీ సాక్షిగా ధ్వజమెత్తారు. సర్వే నంబర్ 62, 63లలో జరుగుతున్న ఈ అక్రమ మైనింగ్ వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోందని ఆయన ఆరోపించారు. మైనింగ్ శాఖ నోటీసులు ఇచ్చినా, లేఖలు రాసినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడి అరెస్టును ప్రస్తావిస్తూ హరీశ్ రావు ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. చిన్న తప్పు చేశారనే నెపంతో మహిపాల్ రెడ్డి తమ్ముడిని రాత్రికి రాత్రే అరెస్ట్ చేసి నెల రోజులు జైల్లో పెట్టారని, మరి అంతకంటే పెద్ద అక్రమాలకు పాల్పడుతున్న మంత్రి సంస్థపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. "అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా?" అని మండిపడ్డారు.తన ట్వీట్లపై మంత్రి పొంగులేటి 'మొరిగే కుక్కలు' అంటూ చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అక్కడ కాంగ్రెస్ జెండాలు ఉన్న ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అది కచ్చితంగా పొంగులేటి సంస్థేనని స్పష్టం చేశారు. ఆయన మంత్రి పదవిలో ఉంటే విచారణ నిష్పక్షపాతంగా జరగదని, అందుకే వెంటనే రాజీనామా చేసి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి ఒక అల్టిమేటం జారీ చేశారు. "నేను చెప్పేవి అబద్ధాలైతే నన్ను ఉరి తీయండి లేదా ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయండి. ఒకవేళ నేను చెప్పేవి నిజాలైతే మాత్రం వెంటనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి" అని సంచలన ప్రకటన చేశారు. ఈ సవాల్‌తో అసెంబ్లీలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

# అమరావతిని అంగుళం కూడా కదిలించలేరు

మొదటి పేజీ రువాయి

పంపారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిపై గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని, ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యాలను సుదీర్ఘంగా వివరించారు.

**చారిత్రక నేపథ్యం.. తెలుగుజాతి ఆత్మగౌరవం**

అమరావతికి వందల ఏళ్ల చరిత్ర ఉందని, శాతవాహనులు ఇక్కడి నుంచే పాలన సాగించారని చంద్రబాబు గుర్తు చేశారు. బ్రిటిష్ మ్యూజియంలో సైతం అమరావతి గ్యాలరీ ఉండటమే దీని ప్రాశస్త్యానికి నిదర్శనమని అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడిన ఆంధ్రరాష్ట్రానికి అప్పుడే విజయవాడను రాజధాని చేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని అభిప్రాయపడ్డారు.ఒకప్పుడు తెలుగువారిని 'మదరాసీలు' అని పిలిచేవారని, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని తెలిపారు. పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకుని తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా రాణించారని, తాను సైబరాబాద్ నిర్మించడం వల్లే నేడు తెలంగాణ ఆదాయంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు.

**మూడు రాజధానుల కుట్ర.. జగన్‌పై చంద్రబాబు ఫైర్**

ఎన్నికలకు ముందు అమరావతికి జై కొట్టిన జగన్ మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి మూడు రాజధానుల నాటకానికి తెరలేపారని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. 'ఒక్క ఛాన్స్' పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలన మొదలుపెట్టారని, అమరావతిని శ్మశానం, ఎడారి, ముంపు ప్రాంతం, వేశ్యల రాజధాని అంటూ దుష్ప్రచారం చేసి ప్రజల్లో విషం నింపారని మండిపడ్డారు. మూడు రాజధానుల బిల్లును శాసన మండలి తిరస్కరించి సెలెక్ట్ కమిటీకి పంపితే, నిబంధనలకు విరుద్ధంగా గవర్నర్‌కు పంపి చట్టం చేయాలని చూశారని, కానీ హైకోర్టు జోక్యంతో రాజధానిని కాపాడుకోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు.

**రైతుల త్యాగం.. 1631 రోజుల పోరాటం**

రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని శాంతియుతంగా ప్రభుత్వానికి ఇచ్చారని, ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి ల్యాండ్ పూలింగ్ జరగలేదని చంద్రబాబు అన్నారు. అలాంటి రైతులపై గత ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని, అక్రమ కేసులు బనాయించి, మహిళలని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని ఈడ్చి, కాళ్లతో తన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు 1,631 రోజుల పాటు చారిత్రాత్మక పోరాటం చేశారని, 'న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు' పాదయాత్రతో తమ ఆవేదనను తెలియజేశారని కొనియాడారు. వైసీపీ అమరావతికి, ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేసిందని, అందుకే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారని వ్యాఖ్యానించారు.

**2028 నాటికి అమరావతి పూర్తి.. పనుల పునఃప్రారంభం**

ప్రజాతీర్పుతో రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు ప్రారంభమయ్యాయని చంద్రబాబు అన్నారు. అమరావతి పనులు ఇప్పటికే పునఃప్రారంభమయ్యాయని, దాదాపు రూ.56 వేల కోట్ల విలువైన 91 పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.2028 నాటికి అమరావతిలో ప్రధాన నిర్మాణాలు పూర్తి చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ట్రంక్ రోడ్లు 2027 మే నాటికి, అసెంబ్లీ, హైకోర్టు, ఐకానిక్ టవర్లు 2028 ఆగస్టు నాటికి పూర్తి చేసి ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని వెల్లడించారు. శంకుస్థాపన చేసిన నగరంలో పనులు ఆగిపోయి, మళ్లీ పునఃప్రారంభించడం చరిత్రలో అమరావతిలోనే జరిగిందని అన్నారు.

# అక్రమ మైనింగ్‌లపై సభలో దుమారం

మొదటి పేజీ రువాయి

మైనింగ్ అంశంపై శాసనసభ దద్దరిల్లింది. పద్దులపై చర్చలో భాగంగా గనుల అంశంపై హరీశ్‌రావు మాట్లాడుతూ మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. పొంగులేటిని ఉద్దేశిస్తూ హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మండిపడిన మంత్రులు పదేళ్ల అక్రమాలను ప్రస్తావించారు. బీఆర్ఎస్ సభ్యులు వెల్‌లో బైఠాయించి నినాదాలు చేపట్టగా ఈ క్రమంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారు. 2014 జూన్ 2 నుంచి అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు.

నిబంధనలు ఉల్లంఘించి మైనింగ్

పద్దులపై చర్చలో భాగంగా అసెంబ్లీలో మైనింగ్ అంశం తీవ్ర దుమారం రేపింది. బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అనుమతులు లేకుండా క్రషర్స్ నడుపుతోందని ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘించి మైనింగ్ చేపడుతున్నా ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. రక్షకులే భక్షకులయ్యారని ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తున్న అంశంపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేశారు.

# గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్‌లో అగ్రస్థానం

మొదటి పేజీ రువాయి

ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం తగ్గుముఖం పడుతున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం దానికి పూర్తి భిన్నమైన దిశలో పయనిస్తోంది. గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ (జీటీఐ) 2026 ప్రకారం, ఉగ్రవాదం వల్ల అత్యంత ఎక్కువగా ప్రభావితమైన దేశంగా పాకిస్థాన్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ నివేదికలోని గణాంకాలు పాకిస్థాన్ ఎదుర్కొంటున్న తీవ్రమైన అంతర్గత సవాళ్లను, దశాబ్దాలుగా అనుసరిస్తున్న విధానాల వైఫల్యాలను స్పష్టంగా ఎత్తిచూపుతున్నాయి.గ్రీక్ సిటీ టైమ్స్ తన కథనంలో వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ సూచీలో పాకిస్థాన్ ఉగ్రవాదానికి కేంద్ర బిందువుగా నిలిచింది. 2025 సంవత్సరంలోనే దేశంలో 1,045 ఉగ్రదాడులు జరిగాయని, వాటిలో 1,139 మంది ప్రాణాలు కోల్పోయారని నివేదిక వివరించింది. మరో 1,595 మంది గాయపడగా, 655 మందిని ఉగ్రవాదులు బందీలుగా పట్టుకున్నారు. ఇండెక్స్‌లో 8.574 స్కోరుతో పాకిస్థాన్ అన్ని దేశాల కంటే ముందుంది. 2013 తర్వాత పాకిస్థాన్‌కు ఇదే అత్యంత హింసాత్మక సంవత్సరమని నివేదిక పేర్కొంది. ప్రపంచమంతటా ఉగ్రవాదం తగ్గుతుంటే, పాక్‌లో ఈ స్థాయి పెరుగుదల ఆందోళన కలిగిస్తోంది.పాకిస్థాన్‌లో జరుగుతున్న హింస భౌగోళికంగా కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని నివేదిక గుర్తించింది. ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలోనే 2025లో మొత్తం దాడుల్లో 74 శాతం, మరణాల్లో 67 శాతం నమోదయ్యాయి. ఈ ప్రాంతాలు నిరంతర అస్థిరత, బలహీనమైన ప్రభుత్వ నియంత్రణతో ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రాలుగా మారాయని నివేదిక తెలిపింది. ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దు వెంబడి దశాబ్దాలుగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉదాసీన వైఖరే ఇందుకు కారణమని విశ్లేషించింది.పాకిస్థాన్‌లోని గిరిజన ప్రాంతాలు చాలా కాలంగా పాక్షిక పాలనలో ఉండటం వల్ల అల్-ఖైదా, హక్కానీ నెట్‌వర్క్, స్థానిక ఉగ్ర సంస్థలకు సురక్షిత స్వర్గధామంగా మారాయని నివేదిక వెల్లడించింది. డ్యూరాండ్ లైన్‌కు ఇరువైపులా ఉన్న జాతి, సామాజిక బంధాలు సరిహద్దులు దాటి ఉగ్రవాదుల కదలికలకు మరింత ఆస్కారం కల్పిస్తున్నాయని పేర్కొంది. దీనివల్ల నిఘా, నియంత్రణ సంక్లిష్టంగా మారాయి. ప్రభుత్వ పాలన బలహీనంగా ఉన్న చోట ఉగ్రవాద నెట్‌వర్క్‌లు ఎలా పనిచేస్తాయో ఈ పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయని నివేదిక నొక్కి చెప్పింది.గతంలో తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, నిర్మాణ లోపాల సంచిత ప్రభావమే పాకిస్థాన్ ప్రస్తుత దుస్థితికి కారణమని గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ తేల్చి చెప్పింది. కొన్ని ప్రాంతాలలో దాడులు కేంద్రీకృతం కావడం, నిర్దిష్ట గ్రూపుల ప్రాబల్యం పెరగడం వంటివి పాక్ వ్యవస్థపై తీవ్రమైన ఒత్తిడిని సూచిస్తున్నాయి. ఈ సూచీలో పాకిస్థాన్ అగ్రస్థానానికి చేరడం అనేది ఒక సుదీర్ఘ ప్రయాణం యొక్క ఫలితమని, ఈ పరిస్థితికి దారితీసిన అంశాలు ఇప్పటికీ చురుకుగా ఉన్నాయని నివేదిక స్పష్టం చేసి

# మూసీ ఒడ్డున ఎందుకు?

మొదటి పేజీ రువాయి

కూల్చివేయడానికి, దాదాపు 3 వేల ఎకరాల భూమిని సేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి కుంభకోణాలు, అవినీతి గురించి ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలను ప్రశ్నిస్తే ప్రతిపక్షాన్ని బెదిరించే ధోరణిలో మాట్లాడారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి బెదిరింపులు అలవాటుగా మారాయని, కానీ ఆయన బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని గుర్తుంచుకోవాలని అన్నారు.ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయడానికి ఖజానాలో ఒక్క రూపాయి లేదని చెబుతున్న ముఖ్యమంత్రి, మూసీ ప్రాజెక్టు కోసం మాత్రం లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం విడ్డూరమని అన్నారు. మూసీ ప్రాజెక్టు పేరుతో అక్రమాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీ అవినీతిని ప్రశ్నిస్తే, శివతాండవం చేస్తానని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరమని అన్నారు. ముఖ్యమంత్రి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.

## సిర్గాపూర్ రోడ్డు పనులు స్టార్ట్ అయ్యాక

# మాజీ ఎమ్మెల్యే ధర్నా చేయడం సిగ్గుచేటు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, నారాయణఖేడ్ :** నారాయణ ఖేడ్, సిర్గాపూర్ రోడ్డు పనులు స్టార్ట్ అయ్యాక మాజీ ఎమ్మెల్యే ధర్నా చేయడం సిగ్గుచేటు.. గత రెండేళ్ల నుంచి గుర్తురాని రోడ్డు ఇప్పుడు తీరా పనులు స్టార్ట్ అయ్యాక ధర్నా చేయడం సరికాదు. సిర్గాపూర్ రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ బాలాజీ హార్ట్ మిక్స్ వారికి బ్లాక్ లిస్టులో ఉంచాలని మా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధికారులను ఆదేశించగా వారు కాంట్రాక్టర్కు నోటీసులు ఇచ్చారు. దాంతో ఆయన ఉగాది తర్వాత పనులు స్టార్ట్ చేస్తానని చెప్పి ఇప్పుడు పనులు ప్రారంభించారు. ఇది అడ్వాంటేజ్ గా తీసుకొని భూపాల్ రెడ్డి పార్టీ కార్యకర్తలతో ధర్నా చేయడం సరైనది కాదు. ధర్నా చేస్తేనే పనులు స్టార్ట్ అయ్యాయని గొప్పలు చెప్పుకునేందుకు మాజీ ఎమ్మెల్యే కొత్త నాటకం ప్రదర్శించారు. మూడు రోజుల నుంచి పనులు కొనసాగుతున్నాయి. త్వరలో ఈ రోడ్డు పనులు పూర్తవుతాయి. ధర్నా చేస్తేనే పనులు అవుతున్నాయని బిల్డప్ ఇవ్వడానికి బి ఆర్ యస్ ఎత్తుగడలు వేసింది. ఇన్ని రోజుల నుంచి గుర్తుకు రాలేదా..?. బి ఆర్ యస్ హయాంలో భూపాల్ రెడ్డి కుమారుడు రోషన్ రెడ్డి 21 అభివృద్ధి పనులు తీసుకొని ఒక్క పని చేయకుండా చేతకాక సంవత్సరం తర్వాత పనులు వదిలిపెట్టారు. సి ఆర్ యఫ్ ఫండ్ రూ 20 కోట్లతో మూడు గుంటల నుండి గౌడగామా చౌరస్తా వరకు మా ఎమ్మెల్యే మంజూరు చేశారు. నల్లవాగు మంచి తడకల్ వరకు కూడా రోడ్డు పనులకు నిధులు మంజూరు చేపించారు. నల్లవాగు డ్యాంకు 8 ఎళ్ల కిందట మంజూరు చేసిన రూ. 24 కోట్లు మంజూరు చేసినా ఇలాంటి అభివృద్ధి చేయలేదు. మా ఎమ్మెల్యే వచ్చాక పూర్తి చేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి మహిళ సమైక్య భవనం మరియు ప్రహరీ గోడలు సిసి రోడ్స్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మించడం జరిగింది. నారాయణఖేడ్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు పూర్తి స్థాయిలో నిర్మించడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ 200 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగింది. సిర్గాపూర్ మండలంలోని కడపల్ గ్రామంలో 133 కేవీ సబ్ స్టేషన్ కడపల్ శివారులో నిర్మాణం చేయుటకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు యాదవ రెడ్డి (కడప మాజీ సర్పంచ్) శ్రీనివాసరావు పాటిల్ (సిర్గాపూర్ సర్పంచ్) సిర్గాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కళ్యాణ్ రావు పాటిల్



శ్యాం ప్రసాద్ (సుల్తానాబాద్ సర్పంచ్) నరేందర్ (గోసాయిపల్లి సర్పంచ్ ) పండరి (పొట్టి పల్లి సర్పంచ్ ) నగేష్ (గరిడేగం సర్పంచ్ )జైరాజ్, (మండల ఎస్సీ యువ నాయకులు) కృష్ణ (ఎస్సీ సెల్ మండల బాధ్యులు) అబ్దుల్ హుషాన్ (వార్డు మెంబర్ సిర్గాపూర్ ) జమీల్, జుబేర్, అబ్రార్, మధు (ముబారకపూర్ మాజీ సర్పంచ్) విట్టల్ నాయక్ (లక్ష్మణ్ తాడ సర్పంచ్ ) తుకారం, సుభాష్ కిష్టా గౌడ్, హలీమ్, విట్టల్ రావు పాటిల్, తేజ రావు, దశరథ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప దైవ భక్తుడు ఎమ్మెల్యే జిఎంఆర్

**శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయానికి 75 లక్షల భారీ విరాళం.**


**నేటి వరకు సొంత నిధులతో 210 కు పైగా దేవాలయాల నిర్మాణం..**

**ప్రతి ఒక్కరిలో భక్తి భావం, మతసామరస్యాన్ని పెంపొందించడమే మా లక్ష్యం**


**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28 :** ఒక వైపు అభివృద్ధిలో మరో వైపు ఆధ్యాత్మికలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రతీకగా నిలుపుతూ నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా గుడి, మసీదు, చర్చి నిర్మిస్తే తన వంతు సహకారాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. తాజాగా..పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి 75 లక్షల రూపాయల భారీ విరాళం అందించారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు 75 లక్షల రూపాయల విరాళానికి సంబంధించిన చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మతాలు వేరైనా మనుషులందరూ ఒక్కటేనని.. మానవత్వం, ప్రేమ, శాంతి, మరియు సోదరభావం మతాల మూల సూత్రమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని కాపాడుకుంటూ.. పరమత పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే గత 20 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 210 కి పైగా దేవాలయాలు, వందకు పైనా మసీదులు, ఆశిర్ఖానాలు, 30 కి పైగా చర్చిలు నిర్మించి పరమత సహనానికి ప్రతీకగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు..దైవం పట్ల అచంచల విశ్వాసం, నిష్కామ కర్మ, మరియు క్రమశిక్షణతో కూడిన జీవనం ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంచుతాయని అన్నారు.కుల, మత, వర్గ విభేదాలను మర్చిపోయి, మానవుడిగా ప్రతి ఒక్కరూ సన్మార్గాన్ని అనుసరించడమే



నిజమైన భక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ



కార్పొరేటర్లు శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న మధు, ప్రభాకర్, సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనిషి మరణించినా.. అతని భావజాలం ద్వారా బ్రతికే ఉంటాడు : పర్వతం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** పర్వతం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... అనాడు పేపర్లు, టీవీలు, సోషల్ మీడియా లేని కాలంలో కూడా శివాజీ మహారాజ్, సాహు మహారాజ్ వంటి నాయకులు ఇప్పటికీ ప్రజల గుండెల్లో సజీవంగా ఉండటానికి ప్రధాన కారణాలు మహారాష్ట్రలో శివాజీ విజయాలను, ఆయన ధైర్యాన్ని 'పోవాడాలు' అనే జానపద గేయాల రూపంలో గాయకులు ఊరూరా పాటలు, వీరగాథలను కథల రూపంలో చెప్పడం వల్ల, అక్షరాస్యత లేని సామాన్యులకు కూడా వారి చరిత్ర గుర్తుంది. శివాజీ కేవలం యుద్ధాలు చేయలేదు, ఆయన ఒక పరిపాలనా విప్లవాన్ని తెచ్చారు. అప్పట్లో రైతులపై ఉన్న భారమైన పన్నులను తగ్గించి, వారికి భూమిపై హక్కులు కల్పించారు. ఏ రాజైనా ప్రజల కడుపు నింపితే, ఆ ప్రజలు ఆ రాజును దేవుడిలా చూసుకుంటారు. సాహు మహారాజ్ ఇప్పుడు ఎందుకు గుర్తుకు వస్తున్నారంటే, ఆయన వేసిన పునాది నేటి బీసీలు, సామాజిక న్యాయ ఉద్యమాలకు ప్రాణం. "మీకు మీ నాయకుడు దొరికాడు, ఆయన మీ బానిస సంకెళ్లు తెంచుతాడు" అని సాహు మహారాజ్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని బహిరంగంగా ప్రకటించారు. శివాజీ మరియు సాహు మహారాజ్ చరిత్రలు కనుమరుగు కాకుండా చూసింది జ్యోతిరావు ఫూలే. 1869లో శివాజీ మహారాజ్ సమాధిని కనిపెట్టి, మొదటిసారిగా 'శివ జయంతి'ని నిర్వహించింది జ్యోతిరావు ఫూలే. శివాజీని ఒక 'శూద్ర రాజు'గా, రైతుల పక్షపాతిగా ఫూలే తన రచనల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆ తర్వాత ఆ వారసత్వాన్ని అంబేద్కర్ మరియు నేటి సామాజిక ఉద్యమకారులు ముందుకు తీసుకెళు _న్నారు. అందుకే మనుషులు చనిపోవచ్చు, కానీ వారు సృష్టించిన 'భావజాలం' చావదు. అణచివేతకు గురవుతున్న ప్రతిసారీ ప్రజలకు ఒక 'రక్షకుడు' కావాలి. ఆ రక్షకుడిగా శివాజీ, హక్కుల ప్రదాతగా సాహు మహారాజ్ ప్రజల ఉపచేతన లో స్థిరపడిపోయారు. ఇది రక్తం ద్వారా, సంస్కృతి ద్వారా ప్రవహిస్తూనే ఉంటుంది. వార్తలు చేరడానికి మీడియా అక్కర్లేదు, 'ప్రభావం' ఉంటే చాలు. ఒక నాయకుడు సామాన్యుడి జీవితాన్ని మార్చినప్పుడు, ఆ సామాన్యుడు తన బిడ్డకు ఆ నాయకుడి పేరు పెడతాడు, ఆ కథను చెబుతాడు. అలా మీడియా లేని కాలంలోనే వారు 'అమరత్వం' పొందారన్నారు.



**డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్లు,**
**రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు,**
**9177566741**

# సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కృష్ణాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి అంజయ్య కి 30,000 రూపాయలు. చాకలి నిర్మల కి 10,500 రూపాయలు. కద్పల్ గ్రామానికి చెందిన బసిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి కి 9000 రూపాయలు. గోసాయిపల్లి గ్రామానికి చెందిన చాకలి గోపాల్ కి 38,500 రూపాయలు. కల్హేర్ మండల కేంద్రానికి చెందిన పోచబోయిన బలరాం కి 20,500 రూపాయలు. అనంతసాగర్ గ్రామానికి చెందిన ఆకుల మల్లమ్మ కి 19,500 రూపాయలు. పోతాన్ పల్లి (ఆర్) గ్రామానికి చెందిన నరసమ్మ కి 16,500 రూపాయలు. అంగీర్గా గ్రామానికి చెందిన గైని రమేష్ కి 42,000 రూపాయల. వారి వారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి తోపాటు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, సంజీవ్ రావు పాటిల్, పండరి, మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు బాలయ్య, రవీందర్, సంజీవరెడ్డి మాజీ ఎంపీటీసీలు సంగప్ప,శ్రీనివాస్ గౌడ్, అంజిరెడ్డి, నాయకులు రామ్ రెడ్డి, పండరి, కుమ్మరి సాయిలు, రాములు, చంద్రశేఖర్ రెడ్డి, యాదవరావు, హనుమంత్ రెడ్డి, నర్సా గౌడ్, నర్సింలు, సాయి రెడ్డి, గోపాల్ రెడ్డి,బసవరాజ్ ముంబా, ప్రసాద్, మహేందర్ గౌడ్, ప్రభు గౌడ్, సాయిరాం తదితరులు ఉన్నారు.

# పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కానఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

**నిర్వహించిన జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** సింగరేణి ప్రధాన కార్యలయ జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్య నియమకాలు టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియల గురించి సమీక్షించి, ఉద్యోగులకు సంబందించిన టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులను సకాలం లో పూర్తి చేయాలని, ఉద్యోగుల సంక్షేమం కి సంబందించిన అంశాలలో ఎటువంటి జాప్యం చేయకుండా నిబంధనలనుసరించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం (పర్సనల్) లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# రైతు భరోసా తన ఖాతాలో జమ కావడం లేదని ఆవేదన

**మహిళా రైతు కొత్తకొండ బాలమణి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** కలెక్టర్ కు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు మొర పెట్టుకున్నా రైతు భరోసా నిధులు తమ ఖాతాలో జమ కావడం లేదని రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు కొత్తకొండ బాలమణి శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. బూరుగుపల్లి లో సర్వే నెంబరు 39, 26 సర్వే నెంబర్లు ఒక ఎకరం 10 గంటల భూమి ఉన్నదని జొన్న సాగు చేసినట్టు తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో రైతుబంధు ప్రతిసారి వచ్చేదని ప్రస్తుతం రావడం లేదు అన్నారు. పోయినసారి రాకపోవడంతో ప్రభుత్వ విప్ ఐలయ్య కి, కలెక్టర్ కు సైతం పంటవేసిన ఫోటోలు అందజేసి రైతు భరోసా నిధులు జమ చేయాలని కోరినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు తమ పొలాన్ని సందర్శించి కచ్చితంగా ఈసారి వస్తాయని తెలిపారని ప్రస్తుతం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి రైతు భరోసా తమ ఖాతాలో జమ చేయాలని కోరారు. సాగు భూములకు రైతు భరోసా నిధులు జమ చేస్తున్నప్పటికీ తమకు రాకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# లోక్ అదాలత్‌లో భారీగా కేసుల పరిష్కారం.. 545 కేసులు రాజీతో ముగింపు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మొత్తం 545 కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించినట్లు కోర్టు జడ్జి మంథని శ్రీధర్ తెలిపారు. ప్రజలు తమ వివాదాలను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కోర్టులపై భారాన్ని తగ్గించడం, పరస్పర అంగీకారంతో సమస్యలకు శాంతియుత పరిష్కారం కనుగొనడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. కక్షిదారులు రాజీమార్గాన్ని ఎంచుకొని తమ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సిఐలు, ఎస్సైలు, సంబంధిత అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో దారుణం.. ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య..!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా కంది మండలం జులకల్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇద్దరు మణికంఠ (5), ప్రళయ(4) పిల్లలకు విషమిచ్చి తల్లి మమత (28) ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గత జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో భర్త పెంటయ్య మరణించినట్లు పేర్కొన్నారు. అప్పటినుంచి మమత మనస్తాపానికి గురైనట్లు తెలిపారు. భర్తలేని జీవితం కష్టంగా ఉందని భావించి, శనివారం మధ్యాహ్నం ఇద్దరు పిల్లలకు విషమిచ్చి, వారిద్దరూ మరణించారని నిర్ధారించుకున్న తర్వాతనే ఆమె ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నారాయణఖేడ్ నుండి సిర్గాపూర్, సిర్గాపూర్ నుండి మాసన్ పల్లి వరకు రోడ్డును నిర్మించాలని ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, నారాయణఖేడ్ :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో మంజూరు చేయించిన రోడ్డును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పాలకులు దాని నిర్మించక పోగా పనులు ప్రారంభమై కొన్నిచోట్ల రోడ్డు తవి నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతాను రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారు ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయిన ఈ రోడ్డును నిర్లక్ష్యం చేస్తున్నారని సిర్గాపూర్ మండల కేంద్రంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాధవరావు పటేల్, మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు పాటిల్, సర్పంచ్ తుకారం, ఉప సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచులు భూమ్ రెడ్డి,సంజీవరెడ్డి, రవీందర్, బాలయ్య, బాలాజీ రావు,మాజీ ఎంపీటీసీలు శాంతాబాయి, రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు, యువత అధ్యక్షులు నర్సాగౌడ్, నాయకులు హనుమంత్ రెడ్డి,వసీం, జబ్బర్, మహేందర్ గౌడ్, ప్రసాద్, ప్రభు గౌడ్, సాయిలు, సాయిరాం, శ్రీనివాస్ రెడ్డి, ధర్మానాయక్, మహేందర్ గౌడ్, నారియా నాయక్, తదితరులు ఉన్నారు.

# మార్కెట్ ఏరియాలో అక్రమ గేట్లు





**ప్రజల పాదచారుల రహదారులు... ప్రైవేట్ అడ్డాలుగా మారుతున్నాయి. మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టు నిర్లక్ష్యం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజా రహదారులు ప్రైవేట్ అడ్డాలుగా మారుతున్నాయి. కాగజ్‌నగర్ మార్కెట్ ఏరియాలో కొందరు వ్యాపారులు రోడ్లను తమ సొంత ఆస్తులుగా భావిస్తూ ఇష్టారాజ్యంగా ఆక్రమిస్తున్నారు. రోడ్లపై ఇనుప గేట్లు వేసి పాదచారుల దారిని పూర్తిగా మూసివేశారు.

**ప్రైవేట్ పార్కింగ్:** పబ్లిక్ రోడ్లను తమ కార్లు, బైకుల పార్కింగ్ కోసం వాడుకుంటూ 'నో పార్కింగ్' బోర్డులు పెడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం:లి మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తినట్టు ఉండి స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సామాన్యుల రాకపోకలకు అడ్డుగా ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాగజ్‌నగర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జలగం వారి శ్రీరామ ప్రసాద వితరణ సేవా కార్యక్రమం

## సీతారామచంద్ర స్వామి సేవలో జలగం బ్రదర్స్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం , సారపాక గ్రామంలో భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం రోజు నుండి పట్టాభిషేకం వరకు కొనసాగిన ఈ సేవల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకి, తీర్థయాత్రికుల కోసం ప్రత్యేకంగా జలగం జయప్రద, జలగం చంద్రశేఖర రావు, జలగం జగదీష్ ఆధ్వర్యంలో భోజనం, పులిహోర, పానకం, మజ్జిగ, మంచినీళ్లు ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి కల్యాణ మహోత్సవమున్నకు భక్తులు సుదూర ప్రాంతాల నుండి రావడం జరుగుతుందని వారందరికీ మా కన్నతల్లి (జలగం జయప్రద) ఆశీర్వాదంతో మా వంతుగా భోజనం, పులిహోర, పానకం, మజ్జిగ ప్యాకెట్లు ,మంచి నీటి ప్యాకెట్లు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా స్వామివారి సేవలో పాల్గొంటున్నాము మున్ముందు కూడా మా జలగం బ్రదర్స్ ఆధ్వర్యంలో చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మా




స్నేహితులు శ్రేయోభిలాషులు పాల్గొని కార్యక్రమాన్నీ విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము


# ఫ్లాట్లు అప్పగించడంలో చేతులెత్తేసిన ఇన్కార్

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28:** పటాన్ చెరు సాకి చెరువు వద్ద భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టిన ఇన్కార్ లేక్ సిటీ యాజమాన్యం మోసాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. అపార్ట్ మెంట్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో, ఫ్లాట్లు అప్పజెప్పాలంటూ సుమారు 450 గ్రూపు సభ్యులుగా ఉన్న బాధితులు శనివారం ఇన్కార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు న్యాయం చేయాలంటూ ప్ల కార్డులను ప్రదర్శిస్తూ మీడియాతో మాట్లాడారు. 2021లో పటాన్ చెరు సాకి చెరువుకి ఆనుకొని సుమారు 6 ఎకరాల్లో విస్తీర్ణంలో, 1500 ఫ్లాట్ లతో నిర్మాణం పనులు మొదలుపెట్టి ఇప్పటివరకు నిర్మాణం పూర్తి చేయలేదని బాధితుల ఆరోపించారు. ఐదేళ్లు గడిచినా నిర్మాణం పూర్తి కాకపోవడంతో, చేసేదేమీ లేక ధర్నాకు దిగాల్సి వచ్చిందని వారు తెలిపారు. 2024 జూన్ లోనే ఫ్లాట్లు అప్పగిస్తామన్న చెప్పిన ఇన్కార్ యాజమాన్యం, గడువు ముగిసినా ఫ్లాట్లు అప్పగించ లేదన్నారు. గత రెండేళ్లుగా ఫ్లాట్లు అప్పగించాలని ఇన్కార్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నా, కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ఫ్లాట్లు మాకు అప్ప చెప్పకుండా, నిర్మాణం పూర్తి చేయకుండా, మా వద్ద నుండి కోట్లలో డబ్బులు వసూలు చేసి కోకాపేట్, శంషాబాద్, కోహెడ తదితర ప్రాంతాల్లో మరో ఆరు ప్రాజెక్టులకు డబ్బులు పెట్టుబడి పెట్టి మమ్మల్ని మోసం చేసిందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం, బ్యాంకులు సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా




ఇన్కార్ సంస్థ యాజమాన్యం ఫ్లాట్ల అప్పగింతపై స్పష్టత ఇవ్వాలని, లేనియెడల టీజీ రేరాకు ఆశ్రయించి, తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

# గుర్తుంచుకోండి.. చూస్తూ ఊరుకోం - పాకిస్థాన్ స్ట్రాంగ్ వార్నింగ్ !



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్న వేళ.. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో జరిగిన వైమానిక దాడి అంతర్జాతీయ స్థాయిలో కలకలం రేపింది. ముఖ్యంగా ఈ దాడి పాకిస్థాన్ రాయబార కార్యాలయం సమీపంలో జరగడం వల్ల పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనపై పాకిస్థాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇజ్రాయెల్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేసింది. సమాచారం ప్రకారం.. గురువారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో టెహ్రాన్‌లోని పలు ప్రాంతాలపై వైమానిక దాడులు చోటుచేసుకున్నాయి. ఈ దాడిలో పాకిస్థాన్ ఎంబసీ నేరుగా లక్ష్యంగా కాకపోయినా, దాని సమీపంలోని భవనాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. భారీ పేలుళ్లతో ఆ ప్రాంతం ఒక్కసారిగా వణికిపోయింది. అయితే, పాకిస్థాన్ దౌత్యవేత్తలు, సిబ్బంది సురక్షితంగా ఉన్నారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనపై స్పందించిన పాకిస్థాన్, కఠినమైన హెచ్చరికలు చేసింది. "పాకిస్థాన్... ఖతార్‌లా మౌనంగా ఉండదు. ప్రపంచంలో ఎక్కడైనా మా దౌత్యవేత్తలకు హాని జరిగితే, దానికి తీవ్రమైన ప్రతిస్పందన ఉంటుంది" అని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇదిలా ఉండగా ఈ దాడిపై ఇప్పటివరకు అమెరికా లేదా ఇజ్రాయెల్ అధికారికంగా స్పందించలేదు. అయితే, ఇరాన్‌పై ఇటీవలి కాలంలో ఇజ్రాయెల్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య నెలలుగా కొనసాగుతున్న ప్రతీకార దాడులు ప్రాంతీయ భద్రతకు పెద్ద సవాలుగా మారాయి. ఇక ప్రస్తుతం ఈ ఉద్రిక్తతల మధ్య పాకిస్థాన్ కీలక పాత్ర పోషించే ప్రయత్నంలో ఉంది. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు మధ్యవర్తిత్వం చేసేందుకు ఇస్లామాబాద్ ముందుకు వచ్చింది. ఇరు పక్షాలు అంగీకరిస్తే చర్చలకు వేదికగా నిలవడానికి సిద్ధమని పాకిస్థాన్ అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ దాడి జరగడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది. అంతేకాకుండా ఈ సంక్షోభాన్ని తగ్గించేందుకు టర్కీ, ఈజిప్ట్ వంటి దేశాలు కూడా తెరవెనుక దౌత్య చర్చలు కొనసాగిస్తున్నాయి. గతంలో అమెరికా-ఇరాన్ మధ్య పరోక్ష చర్చలు జరిగినట్లు సమాచారం. త్వరలో పాకిస్థాన్‌లో మరో కీలక సమావేశం జరగవచ్చని అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిణామాలపై స్పందించిన జోహాన్ వాడేఫుల్, త్వరలో అమెరికా-ఇరాన్ చర్చలు జరిగే అవకాశముందని సంకేతాలు ఇచ్చారు. ఈ చర్చలు విజయవంతమైతే ప్రాంతంలో ఉద్రిక్తతలు తగ్గే అవకాశముంది. కానీ ఈ పరిస్థితుల్లో ఏ చిన్న సంఘటనైనా పెద్ద స్థాయి యుద్ధానికి దారితీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# దేశ రక్షణలో భాగస్వాములు కావాలనుకుంటున్నారా.. అయితే ఇండియన్ ఆర్మీలో చేరండి

**భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం 2027 రిక్రూట్మెంట్**

**అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, సంగారెడ్డి ప్రతినిధి:** భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం రిక్రూట్మెంట్ 2027 సంవత్సరానికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైందని, ఆసక్తి కలిగిన యువత ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్‌సైట్ జాయిన్ ఇండియన్ ఆర్మీ పోర్టల్ ద్వారా ఫిబ్రవరి 2026 నుండి 01 ఏప్రిల్ 2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక నోటిఫికేషన్‌ను పూర్తిగా చదవాలని, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు, వైద్య పరీక్షలు వంటి దశలు ఉంటాయని తెలిపారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, దేశసేవలో భాగస్వాములు కావాలని సూచించారు. యువత శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిత్య వ్యాయామం, పరుగు, ఆరోగ్యకరమైన ఆహారం అలవాటు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ, పరీక్షల తేదీలు మరియు ఇతర పూర్తి వివరాల కోసం పై అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించగలరని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు.

**విద్యార్హతలు:**

-అభ్యర్థులు 10వ తరగతి / మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

-5 ప్రధాన విషయాలలో మొత్తం 45% మార్కులు ఉండాలి.

-ప్రతి విషయానికి కనీసం 33% మార్కులు తప్పనిసరి.

**అర్హతలు:**

-వయస్సు: 17½ నుండి 22 సంవత్సరాల మధ్య ఉండాలి.

-ఎత్తు: ప్రాంతానుసారం నిర్దేశిత ప్రమాణాలు వర్తిస్తాయి.

-ఛాతి కొలత: కనీసం 77 సెం.మీ (విస్తరణతో 82 సెం.మీ వరకు).

## వీధి కుక్కల దాడిలో కంటిచూపు

# కోల్పోయిన బాలుడికి అండగా ఎంపీ చామల





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణంలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి, దురదృష్టవశాత్తూ కంటిచూపును కోల్పోయిన చిన్నారి ప్రియాంష్ పరిస్థితిపై భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన బాలుడిని ఎంపీ పరామర్శించారు. కంటికి సంబంధించిన ప్రాథమిక చికిత్స పూర్తయిన నేపథ్యంలో, ఎంపీ ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి బాలుడి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన తక్షణమే స్పందిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో మరియు బీబీనగర్ ఎయిమ్స్ ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా చర్చించారు. చిన్నారి ప్రియాంష్ కు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలగకుండా, బీబీనగర్ ఎయిమ్స్ ద్వారా సాధ్యమైనంత మెరుగైన మరియు అత్యాధునిక వైద్య చికిత్స అందేలా చూడాలని కలెక్టర్ ని మరియు ఎయిమ్స్ అధికారులను ఎంపీ కోరారు. ఆడుకోవాల్సిన వయసులో ఇలాంటి ప్రమాదం జరగడం అత్యంత బాధాకరమని, బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి అండగా ఉంటామని చామల కిరణ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# గెలిస్తే ఢిల్లీని శాసిస్తా: సీఎం మమత బెనర్జీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, పశ్చిమ బెంగాల్ :**
అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే ఢిల్లీని శాసిస్తానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌ను ధ్వంసం చేయాలని చూస్తే భాజపా కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. బెంగాల్‌లోని రాణిగంజ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో శనివారం ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భాజపాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బెంగాల్లో భాజపాను పాతరేసి, ఆ దుష్టశక్తి నుంచి దేశాన్ని రక్షించడమే తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

**అన్ని పార్టీలతో కలిసి స్వాధీనం చేసుకుంటా..**

తన బుద్ధిని మార్చుకోకుంటే భాజపా దేశంలో అధికారాన్ని కోల్పోవడం ఖాయమన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం దిల్లీని స్వాధీనం చేసుకుంటానని పునరుద్ఘాటించారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు వెళ్తానని చెప్పారు. బెంగాల్ భాజపా అధికారంలోకి వస్తే ఇళ్లపైకి బుల్డోజర్లను ప్రయోగిస్తుందని ఆరోపించారు. ఇక ప్రజలంతా రోడ్డున పడాల్సి వస్తుందన్నారు. తమ గెలుపు కోసం దర్యాప్తు సంస్థలను భాజపా ఉపయోగిస్తోందని విమర్శించారు. అందుకే ఎన్నికలకు ముందు హడావిడిగా ఎలక్షన్ కమిషన్ 'సర్' ప్రక్రియ చేపట్టిందని ఆరోపించారు. రాణిగంజ్‌లోని పర్వత ప్రాంతాల్లో ప్రజల జీవన పరిస్థితులపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తరచూ కొండచరియలు విరిగిపడుతుండడం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన చెందారు. ఇలాంటి ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టాలని ఆమె కోరారు. సురక్షిత ప్రాంతాల్లో పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని స్పష్టం చేశారు.

# ఇంటి పన్ను బకాయి 54,614/- రూపాయలు చెల్లించిన బ్యుల రాణి ఎక్స్ కో-ఆప్షన్ మెంబర్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు మున్సిపాలిటీలో ఆస్తి పన్ను బకాయిదారురాలు బ్యుల రాణి ఎక్స్ కో–ఆప్షన్ మెంబర్ ఇంటి పన్ను రూపాయలు – 54,614/–లు పత్రికా ప్రకటన లో వచ్చిన పేపర్ క్లిప్ సందేశాన్ని చూసి తమ ఇంటి పన్ను బకాయి ఉన్నందున తన తమ్ముడు అయిన జెస్సీ ని పురపాలక సంఘం కార్యాలయం కి పంపించి టాక్స్ కట్టినందుకు వారికి ఆలేరు మున్సిపల్ కమీషనర్ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బి.జగన్మోహన్, ఆర్ఐ వెంకటేష్, వాట్ ఆఫీసర్ షేక్ జాఫర్, బిల్ కలెక్టర్లు నాగేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఇట్టి విషయమై పట్టణ ప్రజలకు పేపర్ ద్వారా అవగాహన కల్పించిన ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఆలేరు మున్సిపల్ కమీషనర్ ధన్యవాదములు తెలిపారు.



# ఎమ్మెల్యేల క్రీడా వేడుకల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న - సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే లు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** హైదరాబాద్ లోని ఎల్‌బీ స్టేడియంలో ఎమ్మెల్యేల క్రీడా వేడుకల ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేల తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ క్రీడల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ప్రజాప్రతినిధులు కూడా శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడం చాలా అవసరమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యేలు గా మేము క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, ప్రజలకు కూడా మంచి సందేశం అందుతుందని తెలిపారు. ఈ వేడుకలో పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఉత్సాహంగా క్రీడా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో ప్రారంభమైంది.

# ఎడ్యుకేషనల్ అవార్డ్స్ ప్రదానం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** హైదరాబాద్ లోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో హెచ్ఎమ్‌టివి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెషనల్ ఎడ్యుకేషనల్ అవార్డ్స్ 2026 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు & భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా రంగంలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య, విద్యా రంగ అభివృద్ధి, యువతలో ప్రతిభ ప్రోత్సాహం అవసరమనీ వివరించారు.

# లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులకు త్వరిత పరిష్కారం : కలెక్టర్ పి. ప్రావీణ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి లో జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులను త్వరితగతిన, సులభంగా పరిష్కరించుకోవచ్చని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. శనివారం జిల్లా కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్రతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్, కుటుంబ, ఆస్తి, వైవాహిక, బ్యాంకు సంబంధిత వివాదాలు తదితర కేసులను ఇరువర్గాల పరస్పర అంగీకారంతో తక్కువ సమయంలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గి, సమయం మరియు ఖర్చు ఆదా అవుతాయని చెప్పారు. చిన్న వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం ద్వారా కోర్టులపై భారం తగ్గడమే కాకుండా సమాజంలో సామరస్య వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు.

# మోత్కూర్ లో జరిగే మహాసభ డిహెచ్పిఎస్ కరపత్రం ఆవిష్కరణ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బొశీదుగుల గ్రామంలో తెలంగాణ దళితుల హక్కుల పోరాటాల సమితి (డి.హెచ్.పి.ఎస్ ) ముక్క లక్ష్మీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం , డిహెచ్పిఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు ఇంజ హేమలత సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూలపోచయ్య పాల్గొని డిహెచ్పిఎస్ కరపత్రం ఆవిష్కరణ చెసారు. తదనంతరం డి.హెచ్.పి.ఎస్ బొదుగుల గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. డిహెచ్పిఎస్ అధ్యక్షులు కొమ్ము స్వరూప ఉపాధ్యక్షులు కొత్త చంద్రకళ కార్యదర్శి గొల్లూరు లక్ష్మి సహాయ కార్యదర్శి కొమ్ము నాగరాజు కోశాధికారి గొల్లూరు కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ దళితుల హక్కుల పై పోరాటాలు నిర్వహించాలని ఈనెల 31 తేదీన మోత్కూర్ లో జరిగే డిహెచ్పిఎస్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని అధిక సంఖ్యలో దళితులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దళితులు, గ్రామ శాఖ కార్యదర్శి గొల్లూరు రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్, గ్యాస్ కొరత లేదు...ఎవరి మాటలు నమ్మకండి : అమిత్ షా

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, వెబ్ డెస్క్:** భారత దేశ వ్యాప్తంగా చమురు, ఎల్పిజి కొరత ఉన్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. దీనికి తగ్గట్టుగానే పెట్రోల్ బంకుల దగ్గర వాహనదారులు క్యూ లైన్ లో నిత్యం కనిపిస్తున్నారు. అయితే ఈ నేపథ్యంలోనే పదే పదే కేంద్ర ప్రభుత్వం, ఎవరు ఆందోళన చెందకూడదని కోరుతోంది. లేటెస్ట్ గా కేంద్ర మంత్రి అమిత్ షా కూడా దీనిపై స్పందించారు. ఇండియాలో ఎలాంటి సమస్య రాదని.. గ్యాస్, ఆయిల్ కొరత ఎక్కడ లేదని క్లారిటీ ఇచ్చారు అమిత్ షా. కొంత మంది తప్పుడు ప్రచారం.. దాని వల్ల జనాలు భయాందోళనకు గురికాకూడదని కోరారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని జనాలు నమ్మాలని విజ్ఞప్తి చేశారు అమిత్ షా. ఏ యుద్ధంలోనూ ఇండియా జోక్యం చేసుకోవాలని కోరుకోవడం లేదని క్లారిటీ ఇచ్చారు. పెట్రోల్, డీజిల్ ఎక్సైజ్ డ్యూటీలను తగ్గించడంపై కూడా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం యుద్ధ సంక్షోభం ఉన్న నేపథ్యంలో ప్రజలపై భారం పడకుండా ఎక్సైజ్ డ్యూటీలను తగ్గించినట్లు వివరించారు. సంక్షేమం భారాన్ని తనపై వేసుకున్న మొట్టమొదటి దేశం ఇండియా అంటూ వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ఏ దేశం కూడా ఇలా చేయలేదని తాజాగా ఓ సమ్మిట్ లో వెల్లడించారు అమిత్ షా.



**పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలపై అమిత్ షా రియాక్షన్**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలపై అమిత్ షా రియాక్ట్ అయ్యారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీ పార్టీ చిత్తుగా ఓడిపోతుందని వ్యాఖ్యానించారు. టీఎంసీ అవినీతి, అరాచక పాలనపై బెంగాల్ ప్రజలు విసిగిపోయినట్లు తెలిపారు. ఈ తరుణంలోనే బీజేపీ అధికారంలోకి రాబోతుందని వ్యాఖ్యానించారు.

# సమ్మర్ లో ఈ ప్రాంతాలకు వెళ్తే రావాలనిపించదు..

## తక్కవ బడ్జెట్ లో ఇలా చుట్టేయండి..

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28 :** సమ్మర్ వచ్చేసింది. ఏప్రిల్ నెలలో ఎండలు ఇంకా మండిపోనున్నాయి. మార్చి నెలలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక ఏప్రిల్, మే లో ఉష్ణోగ్రతలు అధికమయ్యే అవకాశం ఉంది. మరో నాలుగు రోజుల్లో ఏప్రిల్ ప్రారంభం కానుంది. ఏప్రిల్ లో ఎండల నుంచి దూరంగా ప్రకృతికి దగ్గరగా వెళ్లాలని ఉందా.. అలా హాయిగా చల్లని ప్రదేశాల్లో విహరించాలని ఉందా..? అయితే మీకోసం ఏప్రిల్ లో చూడాల్సిన అద్భుతమైన ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయి. ఈ ప్రాంతాలను తక్కువ టైమ్ లోనే చుట్టి రావచ్చు. వేసవిలో బెస్ట్ టూరిస్ట్ ప్రాంతాలుగా ఇవి ప్రాముఖ్యత పొందాయి. ఇందులో కర్ణాటకలోని కూర్గ్ ప్రాంతం ఎంతో ప్రసిద్ధి చెందింది. వేసవిలో కూర్గ్ ను అనేకమంది పర్యటకులు సందర్శిస్తుంటారు. కూర్గ్ ప్రాంతంలోని సుగంధ ద్రవ్యాలు, కాఫీ, టీ తోటలను ఏప్రిల్ నెలలో మరింతగా ఆస్వాదించవచ్చు. కూర్గ్ కొండలపై నిరంతరం కమ్ముకుని ఉండే పొగమంచు ఓ మంచి విహార ప్రదేశంగా ఉంటుంది. కూర్గ్ అత్యుత్తమ ఆతిథ్యం, సంస్కృతికి కూడా ప్రసిద్ధి చెందింది. అలాగే కేరళలోని పాలక్కాడ్ ప్రాంతం కూడా బెస్ట్ టూరిస్ట్ స్పాట్ గా గుర్తింపు పొందింది. పాలక్కాడ్ ప్రాంతాన్ని కేరళ ముఖద్వారం అని కూడా అనేకమంది పిలుస్తుంటారు.పశ్చిమ కనుమలలో దిగువ భాగంలో ఉన్న కేరళలోని పాలక్కాడ్ ప్రాంతం ఏప్రిల్ నెలలో భారత్ లో సందర్శించడానికి ఉత్తమమైన ప్రదేశాల్లో ఒకటిగా ఉంది. ఇక్కడి దట్టమైన అడవులు, రమణీయమైన పచ్చని కొండ ప్రాంతాలు, హడావుడి నగర జీవితం నుంచి గొప్ప ఉపశమనాన్ని కలిగిస్తాయి. ఇక కర్ణాటకలోని హంపి ప్రాంతం కొండల్లో దాగి ఉంటుంది. ఇక్కడ పురాతన విజయనగర సామ్రాజ్యానికి చెందిన ఆలయాలు, రాజ భవనాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే కేరళలోని వయనాడ్ ప్రాంతం పశ్చిమ కనుమల్లో నెలకొన్న ప్రకృతి సౌందరమైన ప్రాంతం. వయనాడ్ ప్రాంతం పూర్తిగా పచ్చదనంతో కొండలతో చుట్టుకొని ఉంటుంది. పర్యటకులు వయనాడ్ ప్రశాంతతను, ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ, సుగంధ ద్రవ్యాల తోటల్లో విహరించే అవకాశం ఉంది. ఇక తమిళనాడులోని కొడైకెనాల్ ప్రాంతం స్వచ్ఛమైన సరస్సులు, జలపాతాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉంది. వేసవిలో పర్యటకులు సందర్శించేందుకు అత్యుత్తమమైన ప్రదేశంగా చెబుతారు. మీరూ ఈ వేసవిలో ఈ టూరిస్టు ప్రాంతాలకు ఓ లుక్ వేయండి.



# "పాకిస్థాన్ లో నిద్రలేచిన నరరూప రాక్షసులు.. భారత్ కు పెను ముప్పు.!"

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28 :** భారత్ దాయాది దేశం పాకిస్థాన్ ఎంత కొట్టినా చావని పాములా వ్యవహరిస్తోంది. పాకిస్థాన్.. ఎప్పటిలాగే టెర్రరిస్టులకు ఆశ్రయం కొనసాగిస్తూనే ఉందని అమెరికా కాంగ్రెషనల్ రిపోర్ట్ సంచలన విషయాలను వెల్లడించింది. భారత్ లక్ష్యంగా ఇవి పనిచేస్తున్నాయని వార్నింగ్ ఇచ్చింది. పాకిస్థాన్ లో లష్కర్-ఏ- తోయిబా, జైష్-ఈ- మహ్మద్ గ్రూప్ లు మరోసారి యాక్టివ్ అయ్యాయని భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆ రిపోర్టు వెల్లడించింది. ఆ గ్రూప్ లు ఇస్లామిస్ట్- తీవ్రవాద భావాజాలంతో పనిచేస్తున్నాయని.. ఆల్ ఖయిదా, ఐఎస్- ఖోరాసన్ లాంటి సంస్థలతో సత్సంబంధాలను మెయింటైన్ చేస్తున్నాయని హెచ్చరించింది.పాకిస్థాన్.. టెర్రరిస్టు గ్రూప్స్ కు ఇంకా ఆశ్రయం కొనసాగిస్తూనే ఉందని.. భారత్, కాశ్మీర్ టార్గెట్ అవి కార్యకలాపాలు చేస్తున్నాయని అమెరికాకు చెందిన ఓ రీసెర్చ్ సర్వీస్ తన రిపోర్టును వెల్లడించింది. ఉగ్రవాదులను ఇప్పటివరకు ఎన్నో ఆపరేషన్స్ లో అంతం చేసినా.. టెర్రరిస్టుల నిర్మూలన కోసం ఎన్నో పాలసీలను తీసుకొచ్చినా పాకిస్థాన్ లో మాత్రం కొన్ని టెర్రరిస్టు గ్రూప్ లు ఇంకా యాక్టివ్ గానే ఉన్నాయని ఈ మేరకు భారత్ లో భవిష్యత్తులో ముప్పును కలిగించేందుకు సిద్ధం అవుతున్నాయని ఆ రిపోర్టులో ఉంది.లష్కర్-ఏ- తోయిబా గ్రూప్ 2008 ముంబై దాడుల సూత్రధారి, జైష్-ఏ- మహ్మద్ గ్రూప్ 2001 పార్లమెంట్ దాడి పథకాన్ని రచించింది. అయితే ఈ రెండు తీవ్రవాద సంస్థలు పాకిస్థాన్ లో యాక్టివ్ గా ఉన్నట్లు ది కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ పేర్కొంది. పాకిస్థాన్ ను ఈ టెర్రరిస్టు సంస్థలు.. బేస్ గా అలాగే టార్గెట్ గా మలుచుకుంటున్నాయని తెలిపింది. గత కొన్నేళ్లుగా పాకిస్థాన్ లో ఉగ్రవాదం పెరిగింది. 2019 నాటికి ఉగ్రవాద దాడుల్లో మృతి చెందినవారి సంఖ్య 365 కు తగ్గిపోగా.. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ.. 2025లో మృతుల సంఖ్య 4,001 కు చేరిందని గత 11 ఏళ్లలో ఇదే అత్యధికం అని అమెరికా రిపోర్టు తేల్చింది.టెర్రరిజంతో అత్యధిక ప్రభావం చెందిన దేశంగా పాకిస్థాన్ ఉందని రిపోర్టు ప్రకారం తెలుస్తోంది. ఆఫ్ఘానిస్తాన్ లో 2021లో తాలిబాన్ పాలన ప్రారంభం అయినప్పటి నుంచి పాకిస్థాన్ లో తీవ్రవాద కార్యకలాపాలు అధికం అయ్యాయని రిపోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం పాకిస్థాన్ లో ఉన్న ఉగ్రవాద సంస్థలు 5 విభాగాలుగా ఉన్నాయని అవి.. గ్లోబల్ గా, ఆఫ్ఘానిస్తాన్ లక్ష్యంగా, భారత్- కాశ్మీర్ లక్ష్యంగా, దేశీయంగా, అలాగే సెక్టేరియన్ అవుట్ ఫిట్స్ ఇలా ఐదు భాగాలుగా ఉన్నాయి.ముఖ్యంగా పాకిస్థాన్- ఆఫ్ఘానిస్తాన్ సరిహద్దులో 4-6 వేల మంది ఫైటర్స్ అనే పేరుతో ఉగ్రవాదులు కార్యకలాపాలు సాగిస్తున్నట్లు రిపోర్టు పేర్కొంది. ఇక పాకిస్థాన్ లో దేశీయంగా అత్యంత క్రూరమైన సంస్థగా తెహ్రీక్-ఐ- తాలిబాన్ సంస్థ కార్యకలాపాలు సాగిస్తోంది. ఇందులో 2,500 నుంచి 5వేల మంది ఫైటర్ పని చేస్తున్నారు. పాకిస్థాన్ లో ప్రభుత్వాన్ని కూల్చి షరియా చట్టాన్ని అమలు చేసేందుకు ఈ సంస్థ ప్రయత్నాలు చేస్తున్నట్లు అమెరికా రిపోర్టు వెల్లడించింది.ఇక గతేడాది ఏప్రిల్ 22 న కాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడులకు 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దాంతో పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. మే7-10 వరకు జరిగిన ఈ ఆపరేషన్ లో వందలాది మంది ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు.



# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చింతకింద రాజు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చింతకింద రాజు వారి కుటుంబ సభ్యులకు పట్టువస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త ఇంటిలో ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట పట్టణం శ్రీరాంనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రిలీఫ్ ఫిజియో పునరావాసం కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన ఫిజియోథెరపీ సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. ప్రమాదాలు, వృద్ధాప్య సమస్యలు, కండరాల నొప్పులు, శస్త్రచికిత్సల తర్వాత పునరుద్ధరణ చికిత్సలకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, ఇలాంటి ఆధునిక వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే కి అభినందనలు తెలిపారు



# శిక్షణ పొందిన వార్డు సభ్యులకు ధృవీకరణ పత్రాలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పాలనపై వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం చివరి రోజు శనివారం ఎంపీడీవో కె.నాగవేణి శిక్షణ పొందిన వార్డు సభ్యులను అభినందించి వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఆదర్శ గ్రామం తయారు చేయాడంలో వార్డు సభ్యుల క్రియాశీలక పాత్రను వారికి వివరించి తగు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆవుల కిషన్, టిఓటి లు జమ్లా నాయక్, చక్రధర్, సంతోష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ చేస్తున్న 2005-06 ఎస్ఎస్సి విద్యార్థులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట కు చెందిన 2005 - 06 ఎస్ఎస్సి విద్యార్థులు భక్తులకు ప్రజలకు అన్నప్రసాద విత్తరణ చేశారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీరామనవమి సందర్భంగా, పల్లకి సేవ సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు సత్కరించారు కృతజ్ఞతలు చెప్పారు.



# భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ రామనామ స్మరణతో మార్మోగిన రాజపేట



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట** శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం రాత్రి శ్రీ సీతారాముల పల్లకి సేవ మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించగా పల్లకి సేవ కార్యక్రమాన్ని అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రారంభించారు. శ్రీ స్వామివారి నామస్మరణతో గ్రామంలో పలు ప్రధానవీధులలో సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారిని కొలిచారు. అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు దాతలు, జై శ్రీమన్నారాయణ బృందం పాల్గొన్నారు

# దాతలకు కృతజ్ఞతలతో సత్కారం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పల్లకి సేవ ఉత్సవ కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన దాతలకు సత్కారం జరిగింది. ఈ సందర్భంగా పూర్తి అన్న ప్రసాద వితరణ చేసిన రాజపేటకు చెందిన 2005 - 06 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులకు, లడ్డు ప్రసాద దాత శ్రీ భక్త మార్కండేయ రాజపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు చిన్నం వెంకటరమణ పుష్పలత దంపతులకు, చల్లూరు గ్రామానికి చెందిన నంగునూరు వెంకటేశం దంపతులకు ఇతరులకు కూడా చేనేత శాలువాలతో సత్కారం జరిగింది. ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు.

# సుబ్బురి ఇస్తారి దిశ దినకర్మలో పాల్గొన్న టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగలపల్లి రవికుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలలో కాంగ్రెస్ నాయకులు సుబ్బురీ సిద్దేశ్ తండ్రి సుబ్బిరి ఇస్తారి దిశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ సుబ్బు ఇస్తారీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిరేకర్ శ్రీను, పిట్టల బాలరాజ్, సయ్యద్ ముల్తానిషా ముత్తు బోయిని బాలయ్య, గ్రామ పెద్దలు బాల్దే ఐలయ్య,రాములు, వార్డ్ మెంబర్ శీను, సాయిలు, ఎల్లయ్య, రాములు, పోశయ్య, కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వందే భారత్ ట్రైన్ పెరుగులో

# పురుగులు: 50 లక్షలు జరిమానా..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, వెబ్ డెస్క్:**
అముల్ పెరుగును అత్యంత శుభ్రమైన వాతావరణంలో (ఐ ఎస్ ఓ సర్టిఫైడ్ ప్లాంట్స్) తయారు చేస్తారు. పెరుగులో ఉండే ఆమ్ల గుణం వల్ల, ప్యాకెట్‌లో గాలి (ఆక్సిజన్) ఉండదు కాబట్టి, అందులో పురుగులు బ్రతకడం లేదా పుట్టడం అస్సలు సాధ్యం కాదని కంపెనీ వివరించింది.ఓ ప్రయాణికుడికి భోజనం అందించిన 'సర్వింగ్ ట్రే' సరిగ్గా లేకపోవడం వల్లే ఈ సమస్య వచ్చిందని అముల్ తెలిపింది. పురుగులు ట్రే మీద ఉన్నాయే తప్ప, సీల్ చేసిన పెరుగు కప్పు లోపల లేవని వీడియో విశ్లేషణలో తేలిందని పేర్కొంది. ఆ రైలుకు సప్లయ్ చేసిన పెరుగు బ్యాచ్, మా అధికారిక నెట్‌వర్క్ ద్వారా వెళ్ళలేదని కూడా కంపెనీ గుర్తించింది.

**రైల్వే శాఖ తీసుకున్న చర్యలు:**
ఈ ఘటనపై రైల్వే శాఖ చాలా సీరియస్‌గా స్పందించింది. క్యాటరింగ్ సర్వీస్ అందించే ప్రైవేట్ సంస్థకు రూ.50 లక్షలు, ఐఆర్‌సిటిసి కి రూ. 10 లక్షలు.. మొత్తంగా రూ.60 లక్షల జరిమానా విధించింది.నాణ్యత పాటించనందుకు ఆ ప్రైవేట్ ఏజెన్సీ ఒప్పందాన్ని రద్దు చేయాలని నిర్ణయించింది. అముల్ ఉత్పత్తుల నాణ్యతపై నమ్మకంగా ఉందని, రైల్వే విచారణకు పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించింది. ప్రజలు ఏవైనా సందేహాలు ఉంటే మా హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయవచ్చని కోరింది.




## హైదరాబాద్ లో కొత్త కార్పొరేషన్ల హవా..

# ఏప్రిల్ 3 నుంచి ఎవరి పాలన వారిదే

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28, మెయిన్ డెస్క్:** వచ్చేనెల నుంచి మూడు కార్పొరేషన్లలో పూర్తిగా సపరేట్ పాలన మొదలుకానున్నది. ఇప్పటికే మూడుచోట్ల వేరువేరుగా పాలన జరుగుతున్నప్పటికీ ఆర్థికపరంగా అన్ని బాధ్యతలు జీహెచ్ఎంసీనే చూస్తోంది. మార్చి నెల వరకు సీఎంసీ, ఎంఎంసీల జీతాలు కూడా జీహెచ్ఎంసీనే అందజేసింది.కొత్త ఆర్థిక సంవత్సరం మొదలుకానున్న నేపథ్యంలో కీలకమైన రెవెన్యూ, ఫైనాన్స్ విభాగాల విభజన కూడా దాదాపు పూర్తి చేశారు. దీంతో ఏప్రిల్ 1వ తేదీ నుంచి నూతన కార్పొరేషన్లు ఆర్థికంగానూ స్వతంత్రంగా వ్యవహరించనున్నాయి.ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, భవన నిర్మాణాల అనుమతులకు సంబంధించిన ఫీజులు ఆయా కార్పొరేషన్ల ఖాతాల్లోనే జమకానున్నాయి. ఇందుకోసం ఇప్పటికే సాఫ్ట్వేర్ మార్పులు, బ్యాంక్ ఖాతాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారు. అప్పుల విభజన అంశం ప్రభుత్వ పరిధిలో ఉన్నందున, మిగిలిన అన్ని బాధ్యతలు కొత్త కార్పొరేషన్లు స్వయంగా నిర్వహించుకునేలా పనులు చేశారు.

**జీహెచ్ఎంసీపైనే అప్పులు.**

జీహెచ్ఎంసీపై ఉన్న అప్పుల విభజన అంశం ఇంకా కొలిక్కి రాలేదు. గతంలో వివిధ ప్రాజెక్టుల కోసం తీసుకున్న రూ.6,530 కోట్లలో రూ.4,876 కోట్లు ఇంకా చెల్లించాల్సి ఉంది. ఈ అప్పులను ప్రభుత్వమే చెల్లిస్తుందని పలువురు అధికారులు చెప్తున్నప్పటికీ ఇప్పటివరకైతే క్లారిటీ రాలేదు.అప్పటివరకు అప్పుల భారం జీహెచ్ఎంసీపైనే ఉండనున్నది. స్పష్టత వచ్చే వరకు జీహెచ్ఎంసీ నుంచే కిస్తీలు చెల్లిస్తారు. వారంలో క్లారిటీ రాకపోతే వచ్చే నెల చెల్లించాల్సిన రూ.110 కోట్లను జీహెచ్ఎంసీనే కట్టాలి.




## యుద్ధం వేళ మోదీ చాణక్యం..

# కర్ర విరక్కుండా.. పాము చావకుండా..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 28 :**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. యుద్ధం కారణంగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసిన విషయం తెలిసిందే. అయితే చమురు కొరతతో ప్రపంచ దేశాలతో పాటు భారత్ కూడా పలు ఇబ్బందులను ఎదుర్కొంటోంది. అయితే దేశంలో ఇంధన సామర్థ్యాన్ని పెంచుకునేందుకు భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. కర్ర విరగకూడదు.. పాము చావకూడదు అన్న ధోరణిని అవలంభిస్తోంది.ఓవైపు యుద్ధం వద్దు.. చర్చలతో సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ అటు ఇరాన్, ఇరు ఇజ్రాయెల్, అమెరికాకు సూచనలు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఇరాన్ నుంచి ఎలా ఇబ్బంది లేకుండా కేంద్ర ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంటోంది. దాంతో ఇరన్.. హోర్ముజ్ జలసంధి నుంచి భారత్ నౌకలను పంపిస్తోంది. తాజాగా మరో 2 ఎల్పిజి షిప్ లూ హోర్ముజ్ జలసంధిని దాటాయి. అటు గల్ఫ్ దేశాలతోనూ స్నేహం కొనసాగిస్తోంది భారత్.మరోవైపు ఇవాళ సౌదీ అరేబియా యువరాజు, ప్రధానమంత్రి మహమ్మద్ బిన్ సల్మాన్ తో ప్రధాని మోదీ ఫోన్ లో మాట్లాడారు. సురక్షిత నౌకాయానానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఈ విషయాన్ని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ప్రాంతీయ ఇంధన మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను భారత్ తీవ్రంగా ఖండిస్తుందని పునరుద్ఘాటించారు. అలాగే నౌకాయాన స్వేచ్ఛను, షిప్పింగ్ మార్గాలను సురక్షితంగా, నిరంతరం అందుబాటులో ఉంచాల్సిన ఆవశ్యకతపై ఇరువురు అంగీకరించినట్లు తెలిపారు. సౌదీ అరేబియాలోని భారత సమాజ సంక్షేమానికి సౌదీ యువరాజు నిరంతర మద్దతుకు ధన్యవాదాలు తెలియజేశాను.. అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రధాని మోదీ, సౌదీ క్రౌన్ ప్రిన్స్ మధ్య జరిగిన రెండో టెలిఫోనిక్ సంభాషణ ఇది. ఈ సంక్షోభంలో భాగంగా అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులు చేయగా.. ఇరాన్ తిరిగి ఇజ్రాయెల్, ఇతర ప్రాంతీయ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. మరోవైపు ప్రపంచ ఇంధన సరఫరాలో దాదాపు 20 శాతం రవాణా జరిగే కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ వ్యూహాత్మక నియంత్రణ ఉండటం ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలను పెంచుతోంది.ఇక ఇరాన్.. మిత్ర దేశాలుగా పేర్కొన్న జాబితాలో భారత్ కు అనుమతి లభించిన తర్వాత, రెండు ఎల్ పీజీ ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధిని విజయవంతంగా దాటాయి. ఈ పరిణామం భారత్ ఇంధన అవసరాల భద్రతకు పెద్ద ఊరట నిచ్చింది. ఎందుకంటే భారత్ తన ఇంధన అవసరాలలో 90శాతం దిగుమతులపై ఆధారపడుతుంది. తాజాగా బి డబ్ల్యు ఈ ఎల్ ఎం, బి డబ్ల్యు టివైఆర్ అనే ఈ రెండు ఎల్ పీజీ ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లాయి. ఇక పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి.. జగ వసంత్, పైన్ గ్యాస్, శివాలిక్, నందా దేవి అనే నాలుగు భారత్ నౌకలు ఈ జలసంధిని దాటాయి.





## ఆలేరు పెద్దవాగులో నీళ్లు పారుతున్న సందర్భంగా

# ప్రభుత్వ విప్ బీర్ల చిత్ర పటానికి పాలాభిషేకం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు పెద్దవాగులో నీళ్లు పారుతున్న సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బీజాని బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయలు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాస్, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, కౌన్సిలర్లు మరియమ్మ మార్క్, పస్తం ఆంజనేయులు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, జట్ట నీరజ సిద్ధులు, ఎంఎస్ విజయ్, ఎండి జనువుద్దీన్, అగ్గిడి శ్రీశైలం, ముదిగొండ శ్రీకాంత్, పోరాల సతీష్, ఎండి జావిద్, ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు






# 'పెద్ది' కోసం 'లెనిన్' విడుదల వాయిదా

అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న 'లెనిన్' సినిమా విడుదల తేదీలో మార్పు జరిగింది. ముందుగా ప్రకటించిన ప్రకారం మే 1న విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. కొత్త విడుదల తేదీని కూడా ప్రకటిస్తూ.. జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్నట్లు అన్నపూర్ణ స్టూడియోస్ తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేసింది.

నమస్కారం, 'లెనిన్' చిత్ర బృందం తరఫున ఈ ప్రకటన చేస్తున్నాం. ముందుగా ప్రకటించిన ప్రకారం మే 1న విడుదల కావాల్సిన మా 'లెనిన్' సినిమాను వాయిదా వేస్తున్నామని తెలియజేస్తున్నాం.మా ఈ నిర్ణయానికి ఒక ముఖ్యమైన కారణం ఉంది. మా ప్రియమైన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ గారి 'పెద్ది' చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో, సినిమా రంగంలో ఒకరికొకరం గౌరవం ఇచ్చుకుంటూ, ఆరోగ్యకరమైన వాతావరణంలో సినిమాలను కలిసి సెలబ్రేట్ చేసుకోవాలని మేము నమ్ముతున్నాం. రామ్ చరణ్ గారికి, అఖిల్ గారికి మధ్య ఉన్న అనుబంధం గురించి అందరికీ తెలిసిందే. అఖిల్ గారికి చరణ్ గారు ఎప్పుడూ మంచి కోరే శ్రేయోభిలాషి. అందుకే, ఎంతో గౌరవంతో మేము ఈ నిర్ణయం తీసుకున్నాం.ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించాలన్నదే మా లక్ష్యం. 'లెనిన్' చిత్రం అన్ని రకాల భావోద్వేగాలతో నిండిన ఒక పర్ఫెక్ట్ సినిమా వేడుకగా ఉంటుందని మీకు హామీ ఇస్తున్నాం. మా బృందం అత్యుత్తమ పనితీరుతో ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకువస్తుంది.అందుకే, 'లెనిన్' చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2026 జూన్ 26న విడుదల చేయాలని నిర్ణయించాం. మీరు మాపై చూపిస్తున్న ప్రేమకు, అందిస్తున్న మద్దతుకు ఎప్పటికీ రుణపడి ఉంటాం.

ధన్యవాదాలతో,

– టీమ్ లెనిన్ ... అంటూ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. అన్ని రకాల భావోద్వేగాలతో కూడిన ఒక సంపూర్ణ సినిమాటిక్ అనుభూతిని 'లెనిన్' అందిస్తుందని, అత్యుత్తమ రూపంలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చిత్రబృందం హామీ ఇచ్చింది. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



## "అల్లు అర్జున్ ఇంత గొప్ప డాన్సర్ కావడానికి నేనే కారణం" రాధిక ఫన్నీ కామెంట్స్

**సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై చేసిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో నవ్వులు పూయిస్తున్నాయి. అల్లు అర్జున్ ఇంత గొప్ప డ్యాన్సర్ కావడానికి పరోక్షంగా తానే కారణమని ఆమె చమత్కరించారు. ప్రస్తుతం ఆమె న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్న ఒక డ్యాన్స్ రియాలిటీ షోలో ఈ ఆసక్తికర సంభాషణ జరిగింది.షోలో భాగంగా ఒక కంటెస్టెంట్ 'పుష్ప' సినిమాలోని పాటకు అద్భుతంగా డ్యాన్స్ చేశాడు. ఆ ప్రదర్శన చూసిన అనంతరం రాధిక మాట్లాడుతూ.. "అల్లు అర్జున్ అంత మంచి డ్యాన్సర్ అవ్వడానికి కారణం నేనే" అని అన్నారు. దీంతో అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయారు. దీనికి ఆమె వివరణ ఇస్తూ, "చాలా ఏళ్ల క్రితం గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో నేను ఒక సినిమా చేశాను. ఆ సినిమాలో ఒక చిన్న పిల్లాడిని ఎత్తుకుని రైల్వే ట్రాక్‌పై పరుగెత్తే సన్నివేశం ఉంది. ఆ అబ్బాయి ఎవరో కాదు, చిన్నప్పటి అల్లు అర్జున్. బన్నీని అలా ఎత్తుకుని డ్యాన్స్ ఎలా చేయాలో నేనే నేర్పించాను" అంటూ నవ్వుతూ పాత జ్ఞాపకాన్ని పంచుకున్నారు.ప్రస్తుతం 'పుష్ప' చిత్రాలతో పాన్ ఇండియా స్టార్‌డమ్ అందుకున్న అల్లు అర్జున్, దర్శకుడు అట్లీతో ఒక భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సమయంలో రాధిక చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఆమె చేసిన ఫన్నీ కామెంట్స్‌ను అల్లు అర్జున్ అభిమానులు కూడా సరదాగా ఆస్వాదిస్తూ షేర్ చేస్తున్నారు.**















## వాలీబాల్ నేపథ్యంలో వరుణ్ తేజ్ 'బరి'...

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త సినిమా శనివారం హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. 'బరి' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ఆయన క్లాప్ కొట్టి సినిమాను లాంఛనంగా ప్రారంభించారు.హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో ఈ వేడుక జరిగింది. ఈ సినిమాకు వరుణ్ తేజ్ సోదరి నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. తన సొంత నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌పై ఆమె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రాళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదువంశీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలోని వాలీబాల్ క్రీడ ఆధారంగా ఈ సినిమాను హై–వోల్టేజ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.ప్రస్తుతం వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' అనే హారర్ కామెడీ సినిమా షూటింగ్‌లో చివరి దశలో ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే 'బరి' చిత్రీకరణలో పాల్గొంటారు. ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో 2027 సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.